అందరూ గిరిజనులే! కానీ కొందరికే ఎస్టీ రిజర్వేషన్

విశాలాంధ్ర-తాడేపల్లి : అందరూ గిరిజనులే! కానీ కొందరికే ఎస్టీ రిజర్వేషన్‌లని ఆదివాసీ మేధావుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది అనుముల వంశీకృష్ణ అన్నారు. ఆదివారం తాడేపల్లి ప్రెస్ క్లబ్‌లో ఆదివాసీ మేధావుల వేదిక రాష్ట్ర కమిటీతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అరకు పార్లమెంటు సీటును మైదాన ప్రాంత గిరిజనులకు ఇవ్వాలని, 7 ఎస్టీ శాసనసభ నియోజక వర్గాలలో 3 సీట్లు మైదాన ప్రాంత గిరిజనులకు ఇవ్వాలని బీజేపీ, వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలను డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభ్యుల సంఖ్య 119కిగానూ 12 ఎస్టీ శాసనసభ సీట్లను తెలంగాణకు విభజించారని ఆంధ్ర ప్రదేశ్‌కు 175 శాసనసభ నియోజకవర్గాలకు గానూ కేవలం 7 ఎస్టీ శాసనసభ సీట్లను మాత్రమే కేటాయించి ఏపీ గిరిజనులకు తీవ్ర ద్రోహం తలపెట్టారన్నారు. చట్టసభలలో స్థానంలేని మైదాన ప్రాంత గిరిజనులకు ప్రత్యామ్నాయంగా రాజ్యసభ ఇవ్వాలని అన్నారు. సమావేశంలో వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది పులుగు మల్లికార్జున రావు, కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు, హైకోర్టు న్యాయవాది మేదర శివ ప్రసాద్, మైదాన ప్రాంత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాసు శ్రీనివాసరావు, గిరిజన ఐక్య సాధన సమితి అధ్యక్షులు మూడ్ కేశవ నాయక్, పులిబంద శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రేపు మానికొండ ముత్యాలరావు 43వ వర్ధంతి

విశాలాంధ్ర-తాడేపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ అమరజీవి కామ్రేడ్ మానికొండ ముత్యాలరావు 43వ వర్ధంతి సభ ఈ నెల 16న ఉదయం 10 గంటలకు తాడేపల్లి సీపీఐ కార్యాలయంలో జరుగుతోందని సీపీఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కామ్రేడ్ మానికొండ ముత్యాలరావు వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు.

నవ్వటం..నవ్వించటమే ఆరోగ్యానికి అసలైన చిట్కా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మనిషికి..మనిషికి ఆహ్లాదాన్ని పంచేవి చిరునవ్వులేనని, పొట్టచెక్కలయ్యేలా నవ్వించటమే ఆరోగ్యానికి అసలైన చిట్కా అని ప్రముఖ సీనియర్ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ రమణ యశస్వి, సీనియర్ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ వీవీ రామ్ కుమార్ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో హాస్యం పరమౌషధం'అనే అంశంపై ఆదివారం ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామెడీ పుస్తకాలు, హాస్య సినిమాలు చూస్తే ప్రశాంతమైన.. ఆనందమయమైన మానసిక స్థితి ఏర్పడుతుందన్నారు. ఈ ఆరోగ్య సభలో కొండా శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో నారా లోకేష్ నాన్ స్టాప్ సంక్షేమం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణంలో చిరు వ్యాపారుల జీవనోపాధికి అండగా నిలిచేలా నారా లోకేష్ సహకారంతో ఆదివారం సాయంత్రం స్థానిక శ్రీ మార్కండేయ పద్మశాలీయ కళ్యాణ మండపం వద్ద మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు పెద్దఎత్తున టిఫిన్, తోపుడుబండ్లను టీడీపీ నాయకులు అందజేశారు. మంగళగిరికి చెందిన బెల్లంకొండ చిరంజీవి, చిట్టిప్రోలు మల్లేశ్వరి, జగన్నాథం తులసి, కాకుమాను చెన్నప్ప, మద్రి విజయ లక్ష్మి, పంది శ్రీదేవి, ఫణిదపు శివలీల, పెండెం వెంకటేశ్వరమ్మ, షేక్ మహబూబి, తాడిపర్తి లక్ష్మి, ఉద్దంటి జయశంకర్‌లకు టిఫిన్ బండ్లను, బాణాల వెంకట్రావు, చింతపండు వెంకటసుబ్బయ్య, గంజి శివ గోవిందరావు, గుడిపూడి సుశీల, జోగా పద్మ, మల్లెల నాగలక్ష్మి, మన్యం జగదీశ్వరి, పల్లపు దుర్గ నాగలక్ష్మి, షేక్ దస్తగిరి, షేక్ ఇస్మాయిల్, తన్నీరు రమణ, నారా దుర్గాలకు తోపుడు బండ్లను అందజేశారు. తమ జీవనోపాధి కోసం టిఫిన్ బండ్లను, తోపుడు బండ్లను అందజేయాలన్న అభ్యర్థన మేరకు వారి వారి అభ్యర్థులను పరిశీలించి బండ్లను అందజేశారు. కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకి దేవి, పోతినేని శ్రీనివాసరావు, గోవాడ దుర్గారావు, పాల్గొన్నారు.

5వ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన బోనబోయిన

విశాలాంధ్ర-తాడేపల్లి : నారా లోకేష్ సొంత నిధులతో తాడేపల్లి పట్టణం మహానాడు 18వ రోడ్డులోని సుందరయ్య నగర్‌లో రూ.3 లక్షలతో ఏర్పాటు చేసిన అత్యాధునాతన మినరల్ వాటర్ ప్లాంట్‌ను తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావులు టీడీపీ, జనసేన నాయకులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం పట్ల సుందరయ్య నగర్ నివాసితులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రజలకు సేవ చేయకుండా వ్యాపారాలు చేసుకోవడానికి వెళ్ళిపోతే ఓటమి చెందిన లోకేష్ నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయ కర్త నందం అబద్దయ్య, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి జానకీదేవి, పోతినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-తెనాలి : సంక్రాంతి సంబరాలు తెనాలి, పరిసర గ్రామాలలో ఆదివారం ఘనంగా జరిగాయి. తెల్లవారే సరికి సంక్రాంతిని పురస్కరించుకుని పట్టణాలు, గ్రామాల వీథులలో భోగి మంటలు ఆనందోత్సవాలతో వేశారు. ఇళ్ళలోని పాత సామానులు, పనికిరాని చెక్క వస్తువులను తీసుకువచ్చి భోగిమంటలలో వేశారు. భోగిమంటల సందర్భంగా వీథులలో బాలికలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నృత్యాలు చేస్తూ ఆనందడోలికలలో మునిగితేలారు. ప్రధాన సెంటర్లలో చెక్క భజనలు, కోలాటాలు, తాళాల భజనలతో మారుమోగింది.

నిరసనల మధ్య భోగి పండుగ : స్థానిక శివాజీచౌక్‌లో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన భోగి మంటల కార్యక్రమంలో ప్రజలకు కీడు చేసే జి.ఓ.ల ప్రతులను భోగిమంటలలో వేసి తగులబెట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజా మాట్లాడుతూ, గత 4 సంవత్సరాల 10 నెలల జగన్ పాలనలో తెలుగు రాష్ట్ర ప్రజలకు ఓ పండుగా లేదు, జీవితాలలో వెలుగు లేదన్నారు. నేటి సమాజంలో రైతులు, చేతి వృత్తి పనివారలు, విద్యార్థులు, కౌలుదార్లు, నిరుద్యోగ యువత, భవన నిర్మాణ కార్మికులు ప్రతి ఒక్కరూ ఒక్కసారి అని చెబితే మోసపోయి ఇరుకున పడ్డ భావన వారి మనస్సులలో ఉందని, ఆ పీడ శని ఈ భోగి మంటలల్లో కాలి ఆ మంటలు వెలుగు రాష్ట్ర ప్రజలపై ప్రసరించాలని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు రాబోతుందని నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో...

34వ రోజుకు చేరిన అంగన్వాడీ కార్యకర్తల నిరవధిక సమ్మెలో భాగంగా భోగి పండుగ సందర్భంగా దీక్షా శిబిరం వద్ద సంప్రదాయ పద్ధతిలో ముగ్గులు వేసి పిల్లలకు రేగిపళ్ళు పోశారు. భోగి మంటల్లో షోకాజ్ నోటీసులు, ఎస్మా చట్టాన్ని అమలుపై తెచ్చిన జీవో నెంబరు 2 ప్రతులును వేసి తగులబెట్టారు. ఈ ప్రభుత్వ వైఖరి వల్ల మాకు ఈ దుర్గతి పట్టిందని అంగన్‌వాడీ కార్యకర్తలు వాపోయారు.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలి

- లేకుంటే కేసీఆర్‌కు పట్టిన గతే జగన్‌కు పడుతుంది
- ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకుల హెచ్చరిక
- భోగి మంటల్లో నోటిఫికేషన్ల తప్పుడు ప్రకటనలు దగ్ధం

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేనిపక్షంలో తెలంగాణలో నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్‌కు పట్టిన గతే ఏపీలో జగన్‌మోహన్ రెడ్డికి పడుతుందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, ఎస్‌కే వలి హెచ్చరించారు. జాబ్ క్యాలెండర్, డీఎస్సీ నోటిఫికేషన్‌పై తప్పుడు ప్రకటనలు చేస్తూ జగన్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భోగి పండుగను పురస్కరించుకుని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తప్పుడు ప్రకటనల ప్రతులను ఆదివారం భోగి మంటల్లో వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా చైతన్య, వలి మాట్లాడుతూ గ్రూప్-2 ఉద్యోగాలకు ఈ ప్రభుత్వంలో ఇదే మొదటి నోటిఫికేషన్ కావడంతో నిరుద్యోగుల ఇబ్బందులు గమనించి వయోపరితిని 45 ఏళ్లకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో గరిష్ట పరిమితి 44 సంవత్సరాలుగా ఉందని గుర్తుచేశారు. నాలుగేళ్ల నుంచి నోటిఫికేషన్స్ కోసం అభ్యర్థులు నిరీక్షించారని, ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు హడావుడిగా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే డీఎస్సీ ఎందుకు విడదల చేయలేదని, పైగా యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టులకు నోటికేషన్ ఇచ్చినా రోస్టర్ పాటించకుండా రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ మార్చి 17న, గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫిబ్రవరి 25న జరుగుతాయని ఏపీపీఎస్సీ ప్రకటించిందని, ఆ తరువాత మెయిన్స్‌కు 3 నుంచి 6 నెలల సమయం ఇచ్చారన్నారు. దీంతో వైసీపీ ప్రభుత్వంలో ప్రిలిమ్స్ మాత్రమే జరుగుతాయని, ప్రిలిమ్స్ ఫలితాలు ఎన్నికల తరువాతే వచ్చే అవకాశం ఉందని చెప్పారు. నోటిఫికేషన్ విడుదల చేసి కనీసం విద్యార్థులకు సమయం ఇవ్వకుండా తొందరగా పరీక్షలు ఏర్పాటు చేయడం సరైంది కాదని అన్నారు. వైసీపీ హయాంలో పరీక్షలు నిర్వహించి తరువాత ప్రభుత్వం మారితే విద్యార్థుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రిలిమ్స్ పరీక్షా తేదీని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ విడుదల చేసి,యూనివర్సిటీ నియామకాలలో రోస్టర్ సక్రమంగా పాటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అభ్యర్థులను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి బి.శశి మాట్లాడుతూ తక్షణమే జగన్ ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు బన్నీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం దుర్మార్గాలన్నీ భోగి మంటల్లో కాలిపోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గాలన్నీ భోగి మంటల్లో కాలిపోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆకాంక్షించారు. కీడు తొలగాలి-ఏపీ వెలగాలి అన్న సంకల్పంతో ఆదివారం తెల్లవారుజామున కోవెలమూడి రవీంద్ర అధ్వర్యంలో స్థానిక బృందావన్ గార్డెన్స్ సెంటర్‌లో భోగి మంటలు వేసి అందులో రాష్ట్ర సమస్యల ఫోటోలు, ముఖ్యమంత్రి అబద్ధపు హామీలు, చంద్రబాబు అక్రమ కేసు యఫ్.ఐ.ఆర్ కాపీలను భోగి మంటల్లో వేసి తగలపెట్టటం జరిగింది. కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి వికృత చేష్టలు కక్ష సాధింపులతో రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. సంక్రాంతి రోజున అంగన్వాడీలను సీఎం జగన్ రోడ్డున పడేశారని, యువతకు ఉపాధి కల్పించేలా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు భరోసా ఇస్తానన్నారన్నారు.,కార్యక్రమంలో టీడీపీ నేతలు ఈరెంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరావు, వినోద్, సభాపతి, లాంవర్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మహిళలకు ముగ్గుల పోటీ

విశాలాంధ్ర-గుంటూరు : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ సోమవారం మధ్యాహ్నం 2:30 గంటలకు కొత్తపేట లోని 7 హిల్స్ ఫార్మసీ ఎదురుగా గల గుంట గ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు జరుగుతాయని, ప్రతి ఒక్క తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలుగు దేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు బండ్లమూడి లక్ష్మి రాధా దేవి, గంట మౌలిక తెలిపారు. ముగ్గుల పోటీలలో పాల్గొనే వారు తమ పేర్లను ఫోన్ ద్వారా గాని(9490923091) లేదా అదే రోజు ఉదయం కూడా తమ పేర్లను కొత్తపేట మెడికల్ కాంప్లెక్ ఎదురుగా గల తెలుగుదేశం పార్టీ అర్బన్ పార్టీ కార్యాలయంలో పేర్లను నమోదు కోసం సంప్రదించవచ్చునని తెలిపారు. గెలుపొందిన వారికీ మొదటి బహుమతి రూ.25 వేలు, రెండవ బహుమతి రూ.15 వేలు, మూడవ బహుమతి రూ.10 వేలు, పాల్గొన్న ప్రతిఒక్కరికి బహుమతులు ఇవ్వబడు తాయని తెలిపారు. నగరంలోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు : ప్రభుత్వ విప్ అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భోగభాగ్యాలు, పాడి పంటలు, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు, ఆయురారోగ్యాలతో అన్ని వర్గాల ప్రజలు వర్ధిల్లాలని, ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. ఈ సంక్రాంతి సందర్భంగా సీఎం జగన్ సుపరిపాలన మరో 30 సంవత్సరాల పాటు అప్రతిహతంగా కొనసాగాలని.. ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలని..అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ఏపీ ఎళ్ళవేళలా ఆనందంగా ఉండాలని..పేదల కుటుంబాల్లో మరిన్ని ప్రగతి కాంతులు విరబూయాలని లేళ్ళ అప్పిరెడ్డి అభిలషించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగిన సంక్రాంతి వేడుకలకు లేళ్ళ అప్పిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

భోగి మంటల్లో జీవో నెం.2 కాపీ దగ్ధం

విశాలాంధ్ర-తాడికొండ : అంగన్‌వాడీల మనోభావాలను దెబ్బతీసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ రెండు కాపీని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు ఆదివారం తాడికొండలో దగ్ధం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 34 రోజులుగా అంగన్‌వాడీ వర్కర్లు దీక్షలు చేస్తున్నారు. తమకు నెలకు జీతం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అంగన్‌వాడీ వర్కర్లకు సంఘీభావం ప్రకటించారు. ఐద్వా రాష్ట్ర నాయకురాలు ధూళిపాళ్ల రమాదేవి అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యడ్లపల్లి గాంధీ రామ్మోహన్‌రావు, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెండెం కోటేశ్వరరావు, షేక్ షరీఫ్, పి.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో కోడిపందాల నిర్వాహకులు

విశాలాంధ్ర-తాడికొండ : సంక్రాంతి పండుగను పరిష్కరించుకొని గుట్టు చప్పుడు కాకుండా కొండ ప్రాంతంలో రహస్యంగా కోడి పందాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను తాడికొండ పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మూడు పుంజులను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులు జూట్రూ శ్రీనివాస్, గడ్డిపాటి బుచ్చి బాబుపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపర్చనున్నట్లు పోలీసులు తెలిపారు.

టైడ్ గ్రాంట్ కింద రూ.41 కోట్లు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : 15వ ఆర్థిక సంఘం నిధులను టైడ్ గ్రాంట్ కింద రూ.41 కోట్లను ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయితీలకు నాలుగు రోజుల్లో జమ కానున్నాయని ఉన్నతాధికారులు తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, అఖిల భారత పంచాయితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తరిమెల కృష్ణమోహన్‌లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ జీఓను అనుసరించి పరిపాలనా అనుమతులను గ్రామ పంచాయితీలకు కమిషనర్ ప్రొసీడింగ్స్‌ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నిధులను జీతాలుకు..అభివృద్ధి కార్యక్రమాలకు 15వ ఆర్థిక సంఘం నిబంధనల ప్రకారం ఖర్చు పెట్టాలని వారు తెలియజేశారు.

భోగి మంటలు వేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీధర్

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రంలోని కచేరి సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సంక్రాంతి సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచక పాలన అంతమొందాలని ప్రజాపాలన గెలుపొందాలని కోరారు. మండల టీడీపీ నాయకులతో కలసి భోగిమంట వేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, ముంతాజ్, రామ్‌గోపాల్ రావు, వడ్లమూడి అప్పారావు, భాష్యం ఆంజనేయులు, బెల్లంకొండ రాంగోపాల్‌రావు, గల్లా బాబురావు, వడ్లమూడి కిషోర్, వెల్లలచెరువు సురేషు, నాదెండ్ల కల్పన, గంగినీ లీలావతి, సరిపుడి కుమారి, ఎం.పద్మావతి, వడ్లమూడి అప్పారావు, పాటిబండ్ల బాలయ్య, షేక్ రఫీ, మౌలాలి పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి గౌడ కమ్యూనిటీ హాల్లో ఆదివారం సాయంత్రం సంక్రాంతి పండుగ సందర్భంగా తాడేపల్లి మండల గౌడ సంఘం, రామ్ హాస్పిటల్ అధినేత, డాక్టర్ పలగాని శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేసి, డాన్స్ పోటీలలో పాల్గొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం ముఖ్య సలహాదారు జోగి నాగేశ్వరరావు, రాష్ట్ర గౌడ సంఘం ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ వాకా రామ్ గోపాల్, గౌడ సంఘం నాయకులు కంచర్ల కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

భూ యాజమాన్య హక్కుల చట్ట జీవో కాపీలు దగ్ధం

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన... ప్రజలకు అత్యంత ప్రమాదకరంగా మారనున్న భూ యాజమాన్య హక్కుల చట్ట జీవో కాపీలను భోగి మంటల్లో దగ్ధం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం **గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ**

రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం భస్మం అయిపోవటం ఖాయం

విశాలాంధ్ర-గుంటూరుకార్పొరేషన్: ప్రజాగ్రహ జ్వాలల్లో రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం భస్మం అయిపోవటం ఖాయమని, అమలుకాని హామీలతో ఏపీ ప్రజానికాన్ని మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డికి సీఎం హోదాలో ఇదే చట్ట చివరి సంక్రాంతిగా మిగిలిపోనుందని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేసారు. "కీడు తొలగాలి-ఏపీ వెలగాలి" కార్యక్రమంలో భాగంగా సాయి కృష్ణ ఆధ్వ ర్యంలో ఆదివారం స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయం వద్ద ఎందుకు పనికిరాని ఐదేళ్ల వైసీపీ ఎన్నికల మేనిఫెస్టో, టీడీపీ అధినేత చంద్రబాబు, యువ నేత నారా లోకేష్, జనసేన, టీడీపీ, ప్రజా సంఘాల నాయకులపైన, తెలుగుయువత నేతల పైన పెట్టిన సీఐడీ అక్రమ కేసుల ఎఫ్ఐఆర్ కాపీలు, ఐదేళ్లు గడుస్తున్నా జాబ్ క్యాలెండర్లు ఇవ్వకుండా యువతను మోసంచేశారంటూ "ఖాళీ జాబ్ క్యాలెం దర్లు" భోగీ మంటల్లో వేసి, వైసీపీ మోసాల పైన ఏపీ ప్రజానికాన్ని మోసంచేసిన వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోలను, ఖాళీ జాబ్ క్యాలెండర్లను పనికిరాని పాత వస్తువు లుగా భావించి నవశకానికి నాంది పలకాలని భోగి జ్వాలలో తగలపెడుతున్నామన్నారు. టీడీపీ నేతలు షేక్ ఫిరోజ్, దాసరి రాజా మాస్టర్, దామచర్ల శ్రీనివాస్‌రావు, కంచర్ల శివరామయ్య, మేళం సైదయ్య, మహిళా నేతలు కూనంనేని రమణ, నిమ్మగడ్డ పూమిల, వకుళ తదితరులు పాల్గొన్నారు.

అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపెడతా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అహల్య ట్రస్ట్ ఆధ్వర్యంలో డిసెంబర్ 25 నుంచి జనవరి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలలో భాగంగా ఆదివారం అహల్య హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎస్.రాజకుమారి పాల్గొని సంతానం లేని దంపతులు..గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న వారికి..రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న సుమారు 600 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. దాదాపు రూ.2లక్షల విలువ గల మందులను ఉచితంగా అందజేశారు. సంతానలేమికి గల కారణాలు.. వీర్య కణాల పరీక్షలు..అల్ట్రాసౌండ్ పరీక్షలు కూడా ఉచితంగా చేశారు. అదే విధంగా ఇంటింటికి వెళ్ళి సంతానలేమితో బాధపడుతున్న వారికి రీప్రొడక్షన్ మెడిసిన్, మెన్‌స్ట్రువల్ హైజీన్‌పై అవగాహన కల్పించారు. ప్రసవానంతరం తల్లీబిడ్డ తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. గత మూడు నెలలుగా నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 5వేల మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు చెప్పారు. మద్యపానం, ధూమపానం బారినపడిన యువకులకు డీ-అడిక్షన్ క్యాంపులు నిర్వహించి కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు.

పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే నా ఆకాంక్ష : మెడికల్ క్యాంప్ సందర్భంగా డాక్టర్ శనక్కాయల రాజకుమారి తన ఆకాంక్షను ప్రజలకు తెలియజేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నదే నా ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని డాక్టర్ రాజకుమారి తెలియజేశారు.

కృష్ణుడి మందిరం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నగరంలోని ఇందిరా నగర్‌లో యాదవులు కమ్యూనిటీ హాల్, కృష్ణ మందిరం నిర్మాణానికి ఎంటీఎంసీ అనుమతి, స్థలం కేటాయించడం జరిగిందని యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్ర శ్రీనివాసరావు యాదవ్, హైకోర్టు న్యాయవాది జస్టిస్ సోషల్ ఫొరం అధ్యక్షులు యర్రకుల తులసీరామ్ యాదవ్ అన్నారు. ఆదివారం నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు, తులసిరామ్ యాదవ్‌లు మాట్లాడుతూ ఇందిరానగర్‌లో యాదవ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే ఆర్కే, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి నగరపాలక సంస్థ అధికారులు శంకుస్థాపన చేయటం జరిగింది. మునగ పాటి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి అడ్డుపడుతూ పదే పదే కలెక్టర్లకు, మున్సిపల్ కమిషనర్లకు అర్జీలు పెడుతూ కమ్యూనిటీ హాల్, కృష్ణుడి గుడిని కట్టుకోకుండా అడ్డుపడుతూ కోర్టు నుంచి స్టేలు తీసుకు వచ్చి కృష్ణుడి గుడి చుట్టూ ఫెన్సింగ్ వాల్ వేయించడం జరిగిందన్నారు. కమ్యూనిటీ హాల్, కృష్ణ మందిరం నిర్మాణానికి ఏ పార్టీ అయితే సహకరిస్తుందో వారికే యాదవ సోదరులందరూ ఓట్లు వేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తోట శివరాం ప్రసాద్ యాదవ్, దొడ్డక కృష్ణ యాదవ్, తాడిబోయిన సుబ్బారావు యాదవ్, తాడిబోయిన సురేష్ యాదవ్, నాగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, చిర్రావూరు గ్రామం, డోర్ నెం 1-32 నివాసి అయిన లేటు దండమూడి మనోజ్ కుమార్ గారి కుమారుడు 1) దండమూడి నితిన్ కుమార్ వయస్సు 35 సంll లు, లేటు దండమూడి మనోజ్ కుమార్ గారి కుమార్తె అయిన 2) దండమూడి సాయి శ్రీ వయస్సు 30 సంll లు గార్ల ద్వారా సంజాయిషీ పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

[illegible]

బుల్లా చెందు, బుల్లా రమేష్ బాబు, అడ్వకేట్ & నోటరీ

తేదీ : 10-01-2024 CELL: 9394076578

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

అంబరాన్నంటిన జీఎంసీ సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగర పాలక సంస్థ సంక్రాంతి సంబరాల్లో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో భోగి సందర్భంగా ఆదివారం చేపట్టిన సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయాన్నే భోగి మంటలు వెలిగించడంతో సంబరాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు. సంబరాల సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన భోగి మంటలు, పండుగ వాతావరణంను తలపించేలా రంగ వల్లులు, చెరుకు గడల అలంకరణ, అతిధులకు సన్నాయి మేళాలతో స్వాగతం, గంగిరెద్దుల, డప్పు కళాకారుల విన్యాసాలు, కోడి పుంజుల ఆటలు, చిన్నారులకు భోగి పండ్లతో నగరవాసులకు గత సంస్కృతీ, సంప్రదాయాలను జ్ఞప్తికి తెచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ పండగల సందడి అంటే పల్లెటూర్లేనని, గుంటూరు నగరపాలక సంస్థ సంక్రాంతి సంబరాలతో నగరవాసులకు కూడా పండగ వాతావరణం తెచ్చిందన్నారు. నేటితరానికి నాటి సంస్కృతీ, సంప్రదాయాలను తెలియచేసేలా సంబరాలు జరుగుతున్నాయని, నగరవాసులు కుటుంబ సభ్యులతో సంబరాల్లో పాల్గొని సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగువారికి అతి ప్రధానమైన పండగ అని, కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్నా సంక్రాంతికి సొంత గ్రామాలకు వచ్చి పండగ జరుపుకుంటారన్నారు. ఎంపీ(రాజ్యసభ) అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తన పంట చేతికి వచ్చిన సందర్భంగా ఆనందంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి అని, అటువంటి పండుగ గుంటూరు నగరంలో జరుగుతుందని, నగర ప్రజలు సంక్రాంతి సంబరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని ఆస్వాదించాలని అన్నారు. అనంతరం మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యేలు మద్దాలి గిరిధర్, ముస్తఫాలు పాటలకు నృత్యాలు చేస్తూ హరిదాసు వేషధారణతో ప్రజలను అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్ శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్ఈ సుందర రామిరెడ్డి, డీఈఈ మహ్మద్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...

సాయంత్రం 6 గంటల నుంచి చిన్నారుల కూచిపూడి, భరత నాట్యాలు, జుంబా డ్యాన్స్‌తో ప్రేక్షకులు మైమరచిపోయారు. జబర్దస్త్ ఇమ్మానుయెల్‌చే ఆనందో బ్రహ్మ కామెడీ, వెంకి మంకీ టాకింగ్ డాల్, జబర్దస్త్ ఆనంద్‌చే మిమిక్రి, డాన్స్ క్రి, హాస్యవల్లరి, జబర్దస్త్ శాంతి స్వరూప్ ఆట పాట కామెడీ టానిక్, జబర్దస్త్ కిరణ్, వెరైటీ డ్రెస్సింగ్ డాన్స్, హేలోమేన్ షో, టు హెడ్స్ డాన్స్, ప్రముఖ మేజీషియన్ శ్యాం జోప్ యాక్ట్ మ్యాజికల్ షోలు నగరవాసులను అలరించారు.

ఎంపీ గల్లా జయదేవ్ సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు ఎపీ గల్లా జయదేవ్ గుంటూరు పార్లమెంట్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సంక్రాంతి పండుగని భోగభాగ్యాలతో, సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులందరితో కలిసి జరుపుకోవాలన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ముస్తఫా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, తూర్పు నియోజకవర్గ సమన్వయ కర్త నూరిఫాతిమా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. 56వ డివిజన్ కార్పొరేటర్ అయిశెట్టి కనకదుర్గ (మార్కెట్ శ్రీను) ఆధ్వర్యంలో నెహ్రూ నగర్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో వారు పాల్గొని మాట్లాడారు. ఊరూ వాడా ఒక్కటై. బంధు మిత్రులు ఏకమై అంబరమంత సంబరంగా జరుపుకునే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి పండుగ అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పురుగుమందు తాగి యువకుని ఆత్మహత్య

విశాలాంధ్ర-తాడికొండ : కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుమందు తాగి యువకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తాడికొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గరికపాడు గ్రామానికి చెందిన గరికపాటి మోజెస్ 26 సంవత్సరాలు అనే యువకునికి నరసరావుపేటకు చెందిన సుష్మాకు ఏడాది క్రితం వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య నిత్యం కీచులాటలు జరుగుతున్నాయి. సుష్మ నరసరావుపేట పోలీస్ స్టేషన్‌లో భర్త మోజెస్‌పై ఫిర్యాదు చేసింది. మనస్థాపానికి గురైన మోజెస్ స్వగ్రామం గరికపాడు చేరుకొని ఆదివారం పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మోజస్‌కు గతంలో మరో యువతితో వివాహం జరగగా ఆమె మరణించింది. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

इंडियन बैंक Indian Bank ALLAHABAD

మిడ్ కార్పొరేట్ బ్రాంచ్
5-1-679, సురభి ఆర్కేడ్, బ్యాంక్ స్ట్రీట్, కోటి, హైదరాబాద్-500001

అనుబంధం-4 [నిబంధన-8(1)]

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 8&9తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించి **ఇండియన్ బ్యాంక్** అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు రుణగ్రహీత **1.విడుర్ హ్యామలేకర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు డైరెక్టర్లు/హామీదారులు/ తనఖాదారులు 2. శ్రీ శిష్టా రామకృష్ణన్ (డైరెక్టర్ & హామీదారు), 3. శ్రీమతి శిష్టా ప్రభావతి (డైరెక్టర్ & హామీదారు), 4. శ్రీమతి తన్నీరు సుజాత (డైరెక్టర్ & హామీదారు), 5. శ్రీ బండ్ల విజయభాస్కర్ (డైరెక్టర్ & హామీదారు)** లకు నోటీసులో పేర్కొన్నట్లుగా మా మిడ్ కార్పొరేట్ బ్రాంచికి బకాయి పడిన బకాయి మొత్తం **రూ.15,82,90,075/- (పదిహేను కోట్ల ఎనభై రెండు లక్షల తొంభై వేల డెబ్బైఐదు రూపాయలు)**లను నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ **31.10.2023** న డిమాండ్ నోటీసు జారీ చేయ డమైనది. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 8తో చదివే సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **18/03/2023** న స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు యివ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా మొత్తం **రూ.15,82,90,075/- (పదిహేను కోట్ల ఎనభై రెండు లక్షల తొంభై వేల డెబ్బైఐదు రూపాయలు)**లు మరియు దానిపై వడ్డీ కొరకు ఇండియన్ బ్యాంక్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది. రుణగ్రహీత ద్వారా హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకునే సమయానికి సంబంధించి సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా కోరడమైనది.

స్థిర ఆస్తి యొక్క వివరాలు

వ. సం.	ఆస్తి వివరాలు	స్వాధీనత తేదీ
1	రంగారెడ్డి జిల్లా, షామీర్‌పేట్ మండలం, కొల్తూరు గ్రామం, జీనోమ్‌వ్యాలీ, బయోటెక్ పార్క్ ఫేజ్-2, సర్వే నం.542, ప్లాట్ నం.3ఏ, వద్ద నిర్మించబడు నిర్మాణంలో ఉన్న 10.00 ఎకరాల కొలత పారిశ్రామిక భూమి. హద్దులు: ఉత్తరం: బయోటెక్ పార్క్ యొక్క ప్లాట్ నం.3, దక్షిణం: బయోటెక్ పార్క్ యొక్క ప్లాట్ నం.4, తూర్పు: బయోటెక్ పార్క్ అంతర్గత రోడ్డు, పడమర: బయోటెక్ పార్క్ యొక్క ప్లాట్ నం.1	9.01.2024
2	ప్రస్తుతమున్న మరియు భవిష్యత్తులో వచ్చు కంపెనీ యొక్క ప్లాంట్, మెషినరీ మరియు ఇతర కదిలించుటకు సాధ్యమైన స్థిర ఆస్తులు	9.01.2024
3	ఆర్‌ఆర్ జిల్లా, మహేశ్వరం మండలం, మహేశ్వరం గ్రామం వద్ద సర్వే నం.319/పి& 320/పి లో శ్రీమతి శిష్టా ప్రభావతి పేరిట ఉన్న 558 చదరపు గజాల కొలత గల గోల్డెన్‌పామ్స్ లేఅవుట్ ప్లాట్ నం.22&23. హద్దులు: ఉత్తరం: 40' రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.21, తూర్పు: ప్లాట్ నం.24 & 25 మరియు పడమర: 33' వెడల్పు రోడ్డు.	9.01.2024
4	ఆర్‌ఆర్ జిల్లా, మహేశ్వరం మండలం, మహేశ్వరం గ్రామం వద్ద సర్వే నం.319/పి& 320/పి లో శ్రీమతి శిష్టా ప్రభావతి పేరిట ఉన్న 400 చదరపు గజాల కొలత గల గోల్డెన్‌పామ్స్ లేఅవుట్ ప్లాట్ నం.20&21. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.22, దక్షిణం: ప్లాట్ నం.19, తూర్పు: ప్లాట్ నం.26 & 27 మరియు పడమర: 33' వెడల్పు రోడ్డు.	9.01.2024
5	ఆర్‌ఆర్ జిల్లా, రాజేంద్రనగర్ మండలం, బుద్వేల్ గ్రామం వద్ద సర్వే నం.488 & 489/ఏలో శ్రీమతి శిష్టా ప్రభావతి పేరిట ఉన్న 444 చదరపు గజాల కొలత గల ప్లాట్ నం.151&152. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.150, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.142&141 మరియు పడమర: 40' వెడల్పు రోడ్డు.	9.01.2024
6	ఆర్‌ఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఆదిబట్ల (ఆదిత్య నగర్) గ్రామం వద్ద సర్వే నం.641 భాగం మరియు 642 భాగంలో శ్రీమతి తన్నీరు సుజాత పేరిట ఉన్న 371 చదరపు గజాల కొలత గల ప్లాట్ నం.51. హద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.55, తూర్పు: 120' అడుగుల రోడ్డు మరియు పడమర: ప్లాట్ నం.52.	9.01.2024
7	శ్రీమతి శిష్టా ప్రభావతి పేరిట ఉన్న హెచ్.నం.5-3-422/6, సర్వే నం.86ఎ,88&89ఎ, కూకట్‌పల్లి, బాలానగర్ మండలం, హైదరాబాద్-500072 నందు గల 315 చదరపు గజాల కొలత భూమి. హద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: హెచ్.నం.2-63/20/2ఎ, తూర్పు: 20' అడుగుల రోడ్డు మరియు పడమర: హెచ్.నం.2-63/21/1.	9.01.2024
8	శ్రీమతి తన్నీరు సుజాత పేరుతో ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డివిజన్, అంకిరెడ్డి పాలెం గ్రామం, ఆర్.ఎస్.నం.90లో ఎసి6.00 సెంట్ల కొలత ప్లాట్ నం.లు 4 & 5. హద్దులు: తూర్పు: 33అడుల వెడల్పు రోడ్డు, దక్షిణం:మామిడాల శేషయ్యనాయుడు ప్లాట్ నం.6, పడమర: దేవగిరి నాగమల్లేశ్వరమ్మ భూమి, ఉత్తరం: అన్నారు సత్యనారాయణ ప్లాట్ నం.3	10.01.2024

తేదీ: 10-01-2024, ప్రదేశం : హైదరాబాద్ సం/-అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

న్యాయవాద సంఘ కార్యాలయంలో భోగి వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ : న్యాయవాద సంఘ కార్యాలయంలో ఆదివారం భోగిమంట ఏర్పాటు చేసి భోగి వేడుకలను న్యాయవాదులు ఘనంగా నిర్వహించారు. భోగి మంటను న్యాయవాద సంఘ అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి ప్రారంభించగా, భోగి ముగ్గులను వేసి అలరించిన ఆడపడుచులకు ఏజిపి ఎం.ఎన్.ప్రసాద్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కర్నాటి చెన్నకేశవరెడ్డి సీనియర్ న్యాయవాదులు పీజే. లూకా, ఎమ్. ఎలీషా బాబు, గరికపాటి సురేష్ కుమార్, నీలం శేఖర్ బాబు, గంధం హరి ప్రసాద్, జెట్టి తిరుపతిరావు, ముంద్రు చంద్ర, నేలపట్ల అశోక్ బాబు, దూళ్ల నాగరాజు, నలబోలు సోమ శేఖర్, గాయత్రి, మహమ్మద్ ఖాసిం, ఏం.రామాంజనేయ రెడ్డి, వెంకట రెడ్డి, కొత్తమాసు రమేష్, కోట పుష్ప కుమార్ పలువురు న్యాయవాదులు, న్యాయ వాద గుమస్తాలు, పలువురు ప్రముఖులు పాల్గొని తెలుగు సంస్కృతి, గొప్ప తనాన్ని గుర్తు చేసుకుంటూ పాతకు వీడ్కోలు, నూతన భావాలకు, కొత్తదనానికి ఆహ్వానం పలుకుతూ సంక్రాంతి అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

మండల కాపునాడు అధ్యక్షుడిగా సిద్ధంశెట్టి బుచ్చిబాబు ఎంపిక

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కాపునాడు అధ్యక్షుడిగా సిద్ధంచెట్టి బుచ్చిబాబును ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ నా నియామకానికి కృషి చేసిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని కాపుల ఐక్యత కోసం వారి సమస్యల కోసం పోరాడుతానని అన్నారు. అన్ని విషయాల్లో చేదోడువాదోడుగా ఉంటూ గ్రామాల్లోని కాపుల సమస్యల పట్ల నెత్తిన స్పందిస్తూ కాపుల అభ్యున్నతికి తోడ్పడతానని ఆయన అన్నారు.

ధనుర్మాస పూజలలో ప్రముఖులు

విశాలాంధ్ర-వినుకొండ : కళ్యాణ మహోత్సవం ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం వినుకొండ ఎన్ఎస్పీ స్థలంలో వినుకొండ చిన్న జీయర్ స్వామి నిలయం నిర్వాహకులు భావనాసి మల్లికా ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి శ్రీ శ్రీ అహోబిల్లా రామానుజ స్వామి దివ్య ఆశీస్సులతో నిర్వహించారు. శ్రీ గోదా రంగనాథ కళ్యాణ మహోత్సవం పూజా కార్యక్రమాల్లో శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానా యుడు సతీమణి మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు దంపతులు మరో మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జునరావు దంపతులు పాల్గొని శ్రీ గోదా రంగనాథ కళ్యాణంలో పాల్గొని పూజ చేశారు. వచ్చిన భక్తులకు, దంపతులకు వాయినంగా స్వామీజీ చేతుల మీదుగా అందజేశారు. భక్తులందరికీ శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు భక్తులకు బాగుండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో ఈ పూజా కార్యక్రమాలు శ్రీ చిన్న జీయర్‌స్వామి మంగళ శాసనాలతో ఈ కార్యక్రమాలు చేశామని ప్రపంచ శాంతిని కోరుతూ ఈ పూజా కార్యక్రమాలు చిన్న జీయర్‌స్వామి నిలయంలో ప్రతి సంవత్సరం కొనసాగుతున్నాయని అందులో భాగంగానే ఈ ధనుర్మాస పూజా కార్యక్రమాలు కూడా చేసినట్లు మల్లికా ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కళ్యాణ పూజా కార్యక్రమాలకు, వినుకొండ న్యాయ వాద సంఘ అధ్యక్షులు వీరాంజనేయ చౌదరి దంపతులు కట్టా సుబ్బారావు దంపతులు హాజరయ్యారు. తమ సేవలు ఎప్పుడు తమకు అందిస్తామన్నారు.

సిమెంట్ కోట్ల అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మన్నం కృష్ణకుమార్

విశాలాంధ్ర-వినుకొండ : సిమెంట్ కోట్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ గా మన్నం కృష్ణకుమార్ వినుకొండ స్థానిక వెల్లటూరు రోడ్డు నందు గల అసోసియేషన్ బిల్డింగ్ నందు ఆదివారం సిమెంట్ షాపులో వారందరూ కలిసి సమావేశమై సభ్యులందరూ ఏకగ్రీవంగా 2024 సంవత్సరానికి నూతన కమిటీని మరియు అధ్యక్షులుగా మనం కృష్ణ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశము నందు సిమెంట్ సంబంధించిన పలు అంశాలు చర్చించడం జరిగింది అనంతరం కృష్ణకుమారును దుశ్శాలవలతో పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా సాదినేని శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా జరిగే మస్తాన్ రావు కోశాధికారిగా గర్రె అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు గంధం శ్రీనివాసరెడ్డి జాయింట్ సెక్రెటరీ వీరు సభ్యులుగా కొనసాగుతారని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

టీడీపీలోకి చేరికలు పార్టీలో చేరికలు

విశాలాంధ్ర-వినుకొండ : భోగి పండుగ నాడు వినుకొండ పట్టణం లో ఆదివారం సీతయ్య నగర్ కి చెందిన అధికార వైసిపి షేక్ పుల్లయ్య సాహెబ్, మీరయ్య, బాల హుస్సేన్ పీరా, బుజ్జి హుస్సేన్ పేరా, షేక్ నాగుల్ మేర, చిన్న శివనాగుల్ మేర, హుస్సేన్ పీరా కుటుంబాలుతో పాటు మొత్తం 50 కుటుంబాలు వినుకొండ పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జి.వి. ఆంజనేయులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించినారు. జి.వి. ఆంజనేయులు మాట్లా డుతూ జగన్ రెడ్డి సైకో పాలనకు చరమగీతం పాడేందుకు జనసేన-టిడిపి సంయుక్తంగా సిద్ధమైందని, ఎటువంటి అభివృద్ధి జరగలేదని గత తెలుగుదేశం పార్టీలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం ఈ ఐదు సంవత్సరంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు లేవని గ్రామాల అభివృద్ధి జరగాలంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారం రావాలని రానున్న ఎన్నికల్లో అరాచక వైసిపి పాలనకు తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్టీలో ఈరోజు చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రములో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ ఆయుబ్ ఖాన్, పఠాన్ సుభాని,పి.వి.సురేష్ బాబు, కౌన్సిలర్ గంధం కోటేశ్వరరావు గంధం సుబ్బారావు, దబ్బాల సుభాని, గోల్డ్ కరిముల్ల, వల్లూరి మురళి కృష్ణ, గుమ్మడి ప్రతాఫ్ పలువురు వార్డ్/పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా భోగి వేడుకలు

విశాలాంధ్ర-యడ్లపాడు: మండలంలో సంక్రాంతి పర్వదిన వేడుకలు భోగి పండుగతో ప్రారంభమయ్యాయి. తెలంగాణ కు చెందిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, పుడమి ఎస్టేట్స్ అధినేత, స్థానికుడు అయిన ముట్టవరపు సురేష్ బాబు గృహానికి విచ్చేసి ఆదివారం ఉదయాన్నే భోగిమంటలు ప్రారంభించారు. భోగిమంటల ప్రారంభంలో గ్రామాలలోని పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే వంకాయలపాడు గ్రామానికి చెందిన యడ్లపాటి లక్ష్మీ నారాయణ, సతీమణి సావిత్రి దంపతులు, గ్రామంలోని పలువురు, గ్రామంలో వేంచేసి వున్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలోని గోదాదేవి కళ్యాణాన్ని ఆదివారం నిర్వహించారు. కాగా ధనుర్మాస చివరి రోజు కావడంతో సొలస గ్రామంలో వేంచేసి వున్న శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నెం.512ను వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర వినుకొండ : రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజానీకానికి వ్యతిరేకంగా తీసుకు వచ్చినటువంటి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నెం 512 ను వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తెచ్చే ప్రజా వ్యతిరేక జీవోలను ప్రజా వ్యతిరేక చర్యలను అన్నింటిని ఈ ప్రభుత్వానికి ఇదే ఆఖరి భోగి అని తెలియజేస్తూ భోగి మంటలలో తగలబెడుతున్నట్లు అఖిలపక్ష రాజకీయ పార్టీలు తెలియజేశాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి రోజైన ఆదివారం ఉదయం ఐదు గంటలకు శివయ్య స్తూపం సెంటర్లో ల్యాండ్ టైటిల్ యాక్ట్ కాపీలను తగుల పెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మె ల్యే జీవీ ఆంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సీపీఎం జిల్లా నాయకులు హనుమంత రెడ్డి, జనసేన జిల్లా నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావు, కె.నాగ శ్రీను రాయల్, కాంగ్రెస్, బి ఎస్ పి, ఎంఐఎం ప్రజా సంఘాల నాయకులు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ప్రజా వ్యతిరేకమైనదని దీనిని వెంటనే రద్దు పరచుకో వాలని వారు డిమాండ్ చేశారు. గతంలో ప్రజల ఆస్తులకు ఏమైనా ఇబ్బందులు కలిగిన ఎడల ఆయా స్థానిక పోలీస్ స్టేషన్లో స్థానిక సివిల్ కోర్టులలో కేసులతో పరిష్కారం అయ్యేది అని ఈనాడు జిల్లాలో ఎల్ ఏటి ఓ, టి ఆర్ ఓ అధికారులను ప్రభుత్వం కొత్తగా నియమించడం వల్ల బాధితులు అందరూ వారి వద్దకు వెళ్లి సర్టిపై చేయించుకుని వారి దయా దాక్షిణ్యాల మీద ఆధారపడి కేసుల పరిస్థితులు నడుస్తాయని లేనియెడల, బాధితులు హైకోర్టుకు వెళ్ళవలసిన పరిస్థితి వచ్చిందని దీనిని రాష్ట్రంలోని ప్రజానీకం మొత్తం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ముఖ్యంగా న్యాయవాదులు ఇప్పటికే ఈ చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ఈ ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయాలని ఉద్యమాలు నిర్వహించారని కావున రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పోకడలు మాని ఈ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను వెంటనే రద్దు పరచుకోవాలని వారి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఒక ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షమీంఖాన్, పెమ్మ సాని నాగేశ్వరరావు, అయుబ్ ఖాన్, సౌదాగర్ జానీ, లాయర్ రామకోటేశ్వరరావు, గన్నమనేని వెంకయ్య, లాయర్ సైదారావు, లాయర్ గోపి, జ్ఞానేశ్వర్ రావు, పీవీ సురేష్, సీపీఐ నాయకులు బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము, సీపీఎం నాయకులు బొంకూరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నూర్ భాషా, ఎంఐఎం షేక్ బాజీ, ఎమ్మార్పీఎస్ ప్రసన్న కుమార్, పిడుగు విజయ్, ఎమ్మెల్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

వరికెపూడిశెలకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి.. అఖిలపక్షాల డిమాండ్

విశాలాంధ్ర-వినుకొండ : వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం 1670 కోట్ల నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. వినుకొండ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఆమ్‌ఆద్మీ నాయకులు రూబెన్ అధ్యక్షతన వరికపూడిశల సాధనకై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుతో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తుం డడంతో సీఎం జగన్మోహన్ రెడ్డి వరికెపుడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి నామమాత్రపు శంకుస్థాపనలు చేసి పల్నాడు ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. వరికెపుడిశెల ప్రాజెక్టు పై జగన్మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని స్పష్టం చేశారు. పల్నాడు ప్రాంత ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉన్న చంద్రబాబు నాయుడు నాడు 340 కోట్లు నిధులు కేటాయించి జీవో విడుదల చేసి అటవీ అనుమతులకు కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. జగన్ రెడ్డి ఒక్క రూపాయి నిధులు కేటాయించకుండా జీవో విడుదల చేయకుండా 62 రోజుల క్రితం నమాత్రంగా శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్టుల నిర్మాణం మరచి రైతాంగానికి తీరని అన్యాయం చేశారని అన్నారు. వెలుగొండ, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణం నాడు చంద్రబాబు నాయుడు వేగవంతం చేసి పనులు చేపడితే జగన్ రెడ్డి ప్రభుత్వం 3 శాతం కూడా ప్రాజెక్టుల పనులు చేయలేదని విమర్శించారు. నదుల అనుసంధానంతో సాగునీరు అందించి రైతు ఆదాయం పెంచి ఆర్థికంగా నిలిచేందుకు చంద్రబాబు నాడు కృషి చేస్తే జగన్ రెడ్డి రైతాంగాన్ని దగా చేశాడని అన్నారు. వరికెపుడిశెల ప్రాజెక్టు పూర్తి చేయలేకపోతే ప్రజలకు మొహం చూపనని ఎన్నికలకు ముందు చెప్పిన వినుకొండ ఎమ్మెల్యే బోల్లా బ్రహ్మనాయుడు ఈ ప్రాంత ప్రజలను మోసం చేశాడని దుయ్యబట్టారు. 1670 కోట్లు నిధులు కేటాయించి జీవో విడుదల చేసి వెంటనే పనులు ప్రారంభించాలని అఖిలపక్ష రౌండ్ టేబుల్ లో నాయకులు తీర్మానం చేశారు. అనంతరం స్థానిక పల్నాడు రోడ్డులో మానవహారం గా ఏర్పడి నిరసన తెలిపారు. సమావేశంలో సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, బూదాల శ్రీను, రాము, సీపీఎం నాయకులు కే హనుమంత్ రెడ్డి, బొంకూరి వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది సి హెచ్ ఎన్ ఎల్ మూర్తి, పిడిఎం రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు, మస్తాన్వలి, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు హనుమాన్ నాయక్,, టిడిపి నాయకులు పెమ్మ సాని నాగేశ్వరరావు, గుంటూరు హనుమంతరావు, వెల్దుర్తి కి చెందిన జలసాధన కమిటీ నాయకులు కోటయ్య, పల్నాడు శ్రీను, వెంకట రామిరెడ్డి, హనుమంతు నాయక్, బీసీ సంఘం నాయకులు నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అక్రమాలతో గద్దెనెక్కిన వారిపై యుద్ధం ఆరంభం: కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : పట్టణంలోని వీరాంజనేయ నగర్ వార్డు నెంబర్ 12లో సతీష్, నవీన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన భోగి సంక్రాంతి సంబరాల్లో భాగంగా మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ సాంప్రదాయమైన దుస్తుల్లో సంక్రాంతి కల ఉట్టిపడేలా ముఖ్యఅతిథిగా విచ్చేసి సంక్రాంతి సంబరాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ యుద్ధం మొదలైంది ఇది సంక్రాంతి కోడిపందం మాత్రమే కాదు.. అవినీతి అక్రమాలతో గద్దనెక్కిన ఒక నియంతపై పోరాటం అన్నారు. సంక్రాంతి వేదికగా నవ్యాంధ్రలో ఎన్నికల సంగ్రామం ప్రారంభమైందన్నారు. భోగిమంటల్లో వైసీపీ ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజలకు 98 శాతం హామీలను నెరవేర్చామని చెప్పుకుంటున్న మోసగాళ్లు నెరవేర్చకపోగా రాష్ట్ర ప్రజల మీద మోయలేని భారాలు మోపాడు మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారని అన్నారు. ఆ మేనిఫెస్టో కరపత్రాలను రాష్ట్రానికి పట్టిన కీడు తొందరగా వదలాలని మేనిఫెస్టోని భోగి మంటల్లో వేసి తగలబెట్టారు. ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతుందన్నారు. ఈ సంక్రాంతితో చెడు రోజులపై మంచి రోజులు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో బొర్రా వెంకట అప్పారావు, డాక్టర్ వడ్డంపూడి పవన్ కుమార్, చౌటా శ్రీనివాసరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, కటకం రామకృష్ణ, నూర్ భాషా జానీ బాబు, నోముల వెంకటరమణ, డోకిన పాపారావు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

21న 'మండలిలో మాస్టారు' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఈ నెల 21వ తేదీ ఆదివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం రాసిన 'మండ లిలో మాస్టారు' పుస్తక ఆవిష్కరణ ఉంటుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణ్ రావు తెలిపారు. ఆదివారం సాయంత్రం స్థానిక సిపిఎం కార్యాలయం సిద్దయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 16 ఏళ్లపాటు ఎమ్మెల్సీగా ఉన్న బాల సుబ్రమణ్యం తాను శాసన మండలిలో చేసిన ఉపన్యాసాలను సంకలనంగా తీసుకు వచ్చారన్నారు. దీనిని జనవిజ్ఞాన వేదిక (జెవివి) ప్రచురణల విభాగం ప్రజల ఉపయోగం కోసం పుస్తక ంగా తీసుకు వచ్చిందన్నారు. గుంటూరులోని ఎన్.జి.ఓ. కల్యాణ మండపంలో జరిగే ఈ పుస్తకావిష్కరణకు అందరిని ఆహ్వానిస్తున్నట్టు ఆయన వివరించారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు డా.దార్ల బుజ్జిబాబు, చిలకలూరిపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి కల్లి శ్రీనివా సరెడ్డి, డా.పివి సుబ్బారావు, చుక్కా విన్సెంట్ పాల్, మల్లీశ్వరవు, తిరుపతి స్వామి, రాజేష్, జాఫర్, సీపీఎం ఏరియా కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : రాజ్యాధికారం ద్వారానే దళితుల అభివృద్ధి సాధ్యమనే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆచరణలో పెట్టిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వ్యవసాయ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలకా జైపాల్ అన్నారు. ఈ నెల 19వ తేదీన విజయవాడలో జరుగుతున్న ఈ మహాక్రతును విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. విగ్రహావిష్కరణ కార్యక్రమం మన బాధ్యతని, ఇది మన అందరి కార్యక్రమం అని అంబేద్కర్‌కు మనమిచ్చే గౌరవం అని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు, వైసీపీ అనుబంధ సంఘాల బాధ్యులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-రెంటచింతల: సంక్రాంతి పండుగ నేపథ్యంలో మండల పరిధిలో కోడి పందేలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కేవీ నారాయణరెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సంప్రదాయ క్రీడల పేరుతో కోడి పందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి సంప్రదాయ క్రీడల్లో పాల్గొని సంక్రాంతి పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. కోడి పందాల కట్టడికి ప్రజలు పోలీసులకు సహరించాలని కోరారు.

అట్టహాసంగా ముక్కెళ్ళపాడు గ్రామంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-నూజెండ్ల : మహిళలు తమ ఇళ్ల ముందు ఆవు పేడతో కల్లాపి చల్లి రంగు రంగుల ముగ్గులు వేసేది దేవతలను భువి పైకి ఆహ్వానించడానికేనని సర్పంచ్ శింగంశెట్టి బాల వెంకటప్రసాద్ అన్నారు. మండలంలోని ముక్కెళ్ళపాడు గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన వచ్చింది. ఉదయం 10 గంటలకే మహిళలు, యువతులు భారీ సంఖ్యలో ముగ్గులు వేసే ప్రాంతానికి చేరుకున్నారు. 10.30లకు ప్రారంభమైన ముగ్గుల పోటీల్లో రంగు రంగుల ముగ్గులు వేశారు. ఇందులో ముఖ్యంగా చుక్కల ముగ్గులు, ప్రకృతి పరమైనవి, సందేశాలు ఇచ్చేవి తదితర ముగ్గులను పరిగణలోకి తీసుకుని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయడం జరిగింది. ప్రథమ బహుమతి సింగంశెట్టి సంధ్య, ద్వితీయ బహుమతిని ఎటుకూరి విజయలక్ష్మి, తృతీయ బహుమతిని నగరి లక్ష్మీ గెలుపొందారు. ప్రథమ బహుమతికి గ్రైండర్, ద్వితీయ బహుమతికి మిక్సీ, తృతీయ బహుమతికి కుక్కర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామకృష్ణ, కమిటీ సభ్యులు కోటేశ్వర రావు, నాగేశ్వరరావు, రామచంద్ర రావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుతో బిల్కిస్‌బానో పోరాటానికి న్యాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గుజరాత్ అల్లర్ల బాధితురాలు బిల్కిస్‌భానో పోరాటం స్ఫూర్తిదాయకమని పలువురు పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయ కులు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ పట్టణ ంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బిల్కిస్‌భానో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుజరాత్ అల్లర్ల సమయంలో తన కుటుంబాన్ని సైతం కోల్పోయి, సామూహిక అత్యాచారానికి గురై న్యాయం కోసం సుదీర్ఘ పోరాటం చేశారని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో న్యాయవ్యవస్థపై గౌరవం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ గోరంట్ల నారాయణ, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ, సీపీఐ నాయకులు పేలూరి రామారావు, భగత్‌సింగ్, సీపీఎం నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, వివిధ ప్రజా సంఘాల నాయకులు అబ్బాస్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: భూ హక్కు చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని 75 తాళ్లూరు బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం భోగిమంటలలో జీవో పత్రాలను తగలబెట్టడం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు, నియోజకవర్గ సీపీఐ కార్యవర్గ సభ్యులు సిహెచ్ పానయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి భూ హక్కు చట్టం సామాన్యులకు నష్టం జరిగేలా ఉందన్నారు. కార్యక్రమంలో డి. రాజు, అభ్యుదయ రైతు సంఘం నాయకులు బి జయరామిరెడ్డి, నాగేశ్వరరావు, జే గురువులు, సత్యానందం, భిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల కరదీపిక విశాలాంధ్ర

విశాలాంధ్ర-పెదకూరపాడు: ప్రజా ఉద్యమాలకు కరదీపిక విశాలాంధ్ర దినపత్రిక ఎంతగానో దోహద పడుతుందని పెద్దకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఆదివారం విశాలాంధ్ర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక అన్ని విషయాలతో కూడిన వాస్తవికతను ప్రజలకు అందించడంలో ఒక ఉద్యమ కరదీపికగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో నియోజవర్గ విశాలాంధ్ర ఇన్చార్జి మునుగోటి శ్రీనివాసరావు, టిడిపి నేతలు మద్దినేని నరసింహారావు, పాటిబండ్ల బాలయ్య, బి వెంకట్రావు, రాజు, కొండవీటి ప్రసాదు పలువురు పాల్గొన్నారు.

క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తూ వీక్షకులను ఆకట్టుకున్న క్రీడాకారులు

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యాన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 పోటీలు హెరాహోరీగా కొనసాగుతున్నాయి. గెలుపుకోసం ఆయా జట్ల క్రీడాకారులు పోటీపడుతున్నారు. క్రీడాప్రతిభను ప్రదర్శిస్తూ వీక్షకులకు ఆకట్టుకుంటున్నారు. ఆరవ రోజైన ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 10 జట్ల మధ్య 5 మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో బాషా 786 (యర్రబాలెం) వర్సెస్ నాటు గుంటల గ్యాంగ్(ఈమని)ల మధ్య మ్యాచ్‌లో బాషా 786 జట్టు విజయం సాధించింది. గల్లీ వారియర్స్ వర్సెస్ ఐఎన్ఆర్ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఐఎన్ఆర్ వారియర్స్ జట్టు గెలుపొందింది. వెంకట్ సీసీ(మంగళగిరి టౌన్) వర్సెస్ ఈమని మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈమని జట్టు, పవన్ ఎఫ్‌సీ(ఉండవల్లి) వర్సెస్ ఆత్మకూరు లయన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో పవన్ ఎఫ్‌సీ జట్టు, పీఎస్ఆర్ యూత్(చినకాకాని) వర్సెస్ సూపర్ సిక్స్ వారియర్స్(టిప్పర్ల బజార్) మధ్య జరిగిన మ్యాచ్‌లో సూపర్ సిక్స్ వారియర్స్ జట్లు విజయం సాధించాయి. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నియోజకవర్గ జనసేన ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీడీపీ-జనసేన నాయకులు కొంత సేపు సరదాగా క్రికెట్ ఆడి పోటీలను తిలకించారు.

దంత వ్యాధులను నిర్లక్ష్యం చేయకండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మన నోటిలో ఎన్నో రకాల సూక్ష్మజీవులు ఉంటాయని, ఈ నేపథ్యంలో నోరు పరిశుభ్రంగా ఉంచుకోకపోతే ఆ క్రిములు దంతాలపై, చిగుళ్ళపై, దవడలపై ప్రభావం చూపి అనేక రకాల వ్యాధులకు కారణమవుతాయని కృప డెంటల్ క్లినిక్ అధినేత, దంత వైద్య నిపుణులు డాక్టర్ జేపీ భరత్ పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరంలో డాక్టర్ భరత్ మాట్లాడుతూ మధుమేహ పద్ధతులు, దీర్ఘకాలం మందులు వాడే వారిలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల సూక్ష్మజీవులు మరింత విజృంభించి కొన్ని రకాల ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తాయన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ టి.సేవకుమార్ మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడుతున్న కుటుంబాలు ఆరోగ్యపరంగానే గాక ఆర్థికంగా కూడా ఎంతో నష్టపోతున్నారని, ప్రజలు వ్యాధి బారిన పడకుండా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పావులూరి రమేష్, వి.సదా శివరావు, కంచర్ల బాలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక భూమి హక్కు చట్టం
ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/2023 నువెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర వినుకొండ : స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం 11 గంటలకు భారత బాచ్చావో పల్నాడు జిల్లా అధ్యక్షులు వి. కోట నాయక్ అధ్యక్ష తన జరిగింది. వి.కోటనాయక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/2023 తీసుకొచ్చి రైతులకు పెను ప్రమాదం తెచ్చిందని, కోర్టులకు వెళ్లాల్సిన అవసరం లేదని అంతా రెవిన్యూ అధికారులే పరిష్కారం చేస్తారని ఆర్భాటంగా ప్రకటించారు. దీనికి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కూడా వంత పడుతుంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెవెన్యూ వ్యవస్థ ఎన్నో అక్రమాలు చేస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుంది. ఈ అక్రమాలపై రైతులు న్యాయ స్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పుడు తెచ్చిన భూమి హక్కు చట్టం ద్వారా రైతులకు ఉన్న ఆ హక్కును రాష్ట్ర ప్రభుత్వం లే కుండా చేస్తుంది. క్రింద స్థాయి నుండి టీఆర్ఓ జిల్లా సాయి వరకు ఏర్పాటుచేసి రైతులకు ఏమన్నా సమస్యలు వస్తే పరిష్కరిస్తారని అప్పటికి పరిష్కారం కాకపోతే హైకోర్టుని ఆశ్రయించ వచ్చుని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. రెవిన్యూ అధికారులు ఒకరు భూములు మరొకరికి అక్రమ పద్ధతుల్లో రికార్డుల కె క్కిస్తూ ప్రజల మధ్య వైశ్యామ్యాలు పెంచుతున్నారు. పీకల లోతు అవినీతిలో కురకపోయింది, ఈ చట్టం ద్వారా వైశ్యామ్యాలు మరింత పెరగనున్నాయి.అవినీతి కూడా ఎన్నడు లేని విధంగా పెరుగనున్నది. న్యాయవాద వృత్తి సైతం దెబ్బతిన నున్నది, న్యాయవాద వృత్తిలో ఆధారపడి న్యాయవాదులు గుమస్తాలు వేలమంది జీవిస్తున్నారు. ఆ కుటుంబాలు రోడ్డున పడనున్నాయి. కార్యక్రమంలో న్యాయవాదులు జ్ఞానేశ్వర్ రావ్, రామకోటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సీపీఎం ఏరియా కార్యదర్శి హనుమంత రెడ్డి, పిడియం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, షేక్ మస్తాన్వలి, ఎంఐఎం పార్టీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి షేక్ బాజీ, అం ఆద్మీ పార్టీ పి. రూబెన్, కాంగ్రెస్ పార్టీ నుండి ఆర్కే నాయుడు, సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి బొంకూర్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ హనుమంత రావు, జిల్లా పౌర్వక్కుల సంఘం జాయింట్ సెక్రెటరీ వినుకొండ పేరయ్య, సురభి వెంకటేశ్వర్లు ప్రజా ప్రతినిధుల అధికారుల బాధితుల సంఘం కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-దుర్గి: బ్రహ్మణ వీధిలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఎస్సై కోటయ్య ఆదివారం ప్రారంభించారు. మండల కేంద్రమైన దుర్గిలో వేంచేసియున్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ళ, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామ స్థాయిలో ముగ్గుల పోటీలు తల పెట్టారు. ముగ్గుల పోటీల ప్రాంతంలో కేశవపట్నం చినగోవిందసూరి హరిదాసు వేషధారణలతో ప్రజల నడుమ ప్రత్యక్ష మయ్యాడు. అనంతరం ఎస్సై, హరిదాసును గ్రామ పెద్దలు ఈసందర్భంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కటకం చినవెంకటయ్య, వెలిదండి శ్రీనివాసరావు, కటకం సత్యనారాయణ, నారాయణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మండల కాపు నేతగా వీరాంజనేయులు

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతల మండల కాపు జేఏసీ అధ్యక్షులుగా గోలి గ్రామానికి చెందిన కోరె వీరాంజనేయులును నియమిస్తూ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు అమ్మ శ్రీనివాసనాయుడు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరి నియామకానికి కృషి చేసిన మాచర్ల నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు పుసుపులేటి బ్రహ్మనాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

గంజెర్ల ఆదిలక్ష్మి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మాచర్ల: పల్నాడు జిల్లా ఓబీసీ మహిళా మండలి అధ్యక్షులు గంజర్ల ఆదిలక్ష్మి జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా కార్యాలయంలో ఆ సంఘం సభ్యులు, నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బర్త్ డే కేక్‌ను ఆమె కట్ చేశారు. అనంతరం ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలకు సరైన న్యాయం జరగటం లేదన్నారు. అన్యాయం జరిగిందని వెళితే, చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే మహిళల పట్ల వివక్షత చూపిస్తున్నారన్నారు. తమ సంఘం తరపున మహిళలకు న్యాయం కోసం ఏ స్థాయిలోనైనా పోరాడటానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. కార్యక్రమంలో నజీర్ భాష, బత్తుల విజయ, తురకా అంజమ్మ, కృష్ణకుమారి, భవాని, రమణ, హరిత, మరియమ్మ, జక్రయ్య, లక్ష్మీ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేణుగోపాల స్వామి కళ్యాణం

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతలలో ఆదివారం గోదాదేవి-వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. భక్తులు నెల రోజులపాటు ధనుర్మాస పూజలు చేశారు. పుణ్య దంపతుల సమక్షంలో కనుల పండువగా వేడుక జరిగింది. అనంతరం భక్తులకు అన్నదానం జరిగింది. సాయంత్రం బాలబాలికలకు స్టోర్, స్కిప్పింగ్, కప్పగంతులాట, కుర్చీలాట నిర్వహించారు. తెల్లవారు జామున భోగి మంటలు చిన్నారులకు భోగి పళ్లు పోశారు. జెట్టిపాలెం లోవాలీబాల్, క్రికెట్, కబాడ్డీ ఆటలు యువకులు ఆనందంగా ఆడుకున్నారు. జెట్టిపాలెం, మల్లవరం, గోలి, సమాధానంపేట క్రీడాకారులు పాల్గొన్నారు.

గాదె వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి నేటి వరకు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు గళం వినిపిస్తూ ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికి అండగా నిలుస్తూ, జనసేన పార్టీని జిల్లాలో అభివృద్ధి పథంగా నడిపించడంలో ముందున్న జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు నియోజకవర్గ కార్యాలయంలో జరుపుకొనడం ఎంత ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, తిరుమలశెట్టి మల్లేశ్వరి, రాడ్ల శ్రీనివాసరావు, దమ్మాలపాడు ఎంపీటీసీ సిరిగిరి రామారావు, సిరిగిరి మణికంఠ, దేవరపల్లి సాగర్, సూరంశెట్టి సతీష్, బత్తిని శ్రీనివాసరావు, నాగురువలి, అంచుల అనీష్, రుద్రగడ శివయ్య, కొమర సుబ్బారావు, ఐలం ఆదినారాయణ, మేళ్ళగు వెంకటేశ్వర్లు, నాగరాజు, మహేష్, రామాంజి, మస్తాన్, పండు, కలేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఎస్.సి.వి.ఎస్ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పట్టణంలోని ఆర్‌వీఎస్ సీవీఎస్ హైస్కూల్‌లో నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ ఒక చోట చేరి వారి గత స్మృతులు నెరవేసుకున్నారు. ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ మదమంచి వెంకటేశ్వరరావు పూర్వ విద్యార్థుల ప్రాధాన్యతల గురించి వివరించారు. తదుపరి ఆత్మీయ అతిథులకు విశిష్ట అతిథులకు పూర్వ విద్యార్థుల కమిటీ దంపతులకు సన్మానించారు. కాలేజీ పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి శివపార్వతి దంపతులను, కమిటీ సభ్యులు శ్రీరామ్ చలపతి విజయలక్ష్మి దంపతులను, శీలం నాగేశ్వరావు,పద్మ దంపతులను కాలేజీ పూర్వ విద్యార్థుల కమిటీ దంపతులందర్నీ ఘనంగా సన్మానించారు.